క్లుప్తంగా

ఆరోగ్య నియమాలు పాటించాలి



పర్వతగిరి: విద్యార్థులు ఆరోగ్య నియమాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హెచ్‌డబ్ల్యూఓ కె.రవికుమార్ సూచించారు. పర్వతగిరి ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో సోమవారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఎం, సిబ్బంది, ఆశ వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడికి గాయాలు



నల్లబెల్లి: కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కిన ఓ గీత కార్మికుడు మోకు జారడంతో కిందపడగా తీవ్రగాయాలైన ఘటన మండలంలోని శనిగరంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. శనిగరం గ్రామానికి చెందిన గండు మల్లేశం రోజు మాదిరిగానే సోమవారం ఉదయం గ్రామశివారులో తాటిచెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

పరామర్శ



చెన్నారావుపేట: గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న మత్స్య పారిశ్రామిక శాఖ జిల్లా డైరెక్టర్, మండల అధ్యక్షుడు చింతకాయల నరేందర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ధైర్యం చెప్పారు. ఆయన వెంట స ర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యు డు ఎండి.రఫీ, జున్నుతుల రాంరెడ్డి, కందిగట్ల సాంబయ్య, సంతోష్, తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి : ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ గ్రామీణ హితకారి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య అన్నారు. చింతనెక్కొండ ఆర్గనైజింగ్ కమిటీ సంఘ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థత, రాజకీయ పరిజ్ఞానం కలిగిన అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఓటును అ మ్ము కోకూడదని కోరారు. ఈ క్యాక్రమంలో దబ్బెట నర్సింహులు, నాగెల్లి ఉప్పలయ్య, పుట్ట స్వామి, గటిక స్వామి, పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు అందజేయాలి



తిమ్మాపూర్‌లో ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజ్‌కుమార్

సంగెం: శాసనసభకు ఎన్నికల ఓటరు స్లిప్పులను ప్రతి ఓటరుకు తప్పకుండా అందజేయాలని తహసీల్దార్ జి.రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్, చింతలపల్లి, పల్లారుగూడ, ఎల్గూర్‌రంగంపేట గ్రామంల్లో ఓటరు స్లిప్పుల పంపిణీని ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు స్లిప్పులు అందజేసి ఓటరు లిస్టులో తప్పనిసరిగా సంతకం తీసుకోవాలన్నారు. ఎన్నికలు అయ్యేంత వరకు ప్రతి పంచాయతీ కార్యదర్శి, బీఎల్ఓ స్థానికంగా ఉంటూ ఎన్నికల కమీషన్ నిబంధనలను , జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీంగ్ స్టేషన్ వారిగా ఏఎస్‌డీల లిస్టును తయారు చేసి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె. కల్పన, మండల ఆర్ఐ శారద తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు కాపాడాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్

నర్సంపేట: ప్రపంచ బాలల హక్కులను కాపాడడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో సోమవారం ప్రపంచ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ బాలలు ప్రధానంగా జీవించే, రక్షణ పొందే, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కుల గురించి వివరించారు. 18 ఏళ్లలోపు బాల బాలికలు ఎలాంటి సమస్యలు, ఆపదలు ఎదురైనా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యాయులు నరేందర్, రాధిక, వాణి, సుజాత, పద్మ, బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

నర్సంపేట: విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో సోమవారం చట్టపరమైన అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహ క్కు చట్టం, బాల కార్మిక నిర్మూలన, మహిళ రక్షణ, బాల్య వివాహ నిషేధిత, వరకట్న నిషేధిత, గృహహింస, పోక్సో చట్టం ఇలా ప్రతి ఒక్కరికి రక్షణ కోసం చట్టాలు, హక్కులు ఉన్నాయని తెలిపారు. భ విష్యత్‌లో ప్రతి ఒక్కరూ సమాజం పట్ల సామాజిక బాధ్యతతో నడవడానికి మన హక్కులు, బాధ్యతలను తెలుసుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ఎదురయ్యే చట్ట, న్యాయపరమైన స మస్యలను పరిష్కరించుకొని ఉన్నతమైన జీవనాన్ని సాఫీగా నడపడానికి అవకాశం ఉంటుందని తెలి పారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన మండల పూజలు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాతలు

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజలు సోమవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఆలయ అర్చకులు స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెపాటి వివేక్‌ప్రీతి, అద్రిత్, దుగ్యాల దేవేందర్‌రావు, రూప, ప్రతీక్, అంజలి, అన్వాయ్‌లు స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీ రాం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, పుల్లూరి స్వామి, కాట రఘు, కొల్లూరి లక్ష్మీనారాయణ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న కృష్ణమాచార్య

కేయూ క్యాంపస్: నైపుణ్యాలను పెంపొందించుకుంటే కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల అడ్జెంట్ ప్రొఫెసర్ కృష్ణమాచార్య తెలిపారు. కళాశాలలోని సెమినార్ హాల్‌లో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.నర్సింహచారి అధ్యక్షతన ఎంబీఏ విద్యార్థులకు సోమవారం నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడారు. న్యాక్ ఏప్లస్ గ్రేడ్ కలిగిన కేయూలోని వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నర్సింహచారి మాట్లాడుతూ ఖాళీ సమయంలో లైబ్రరీ, క్రీడల పట్ల దృష్టి సారించాలని చెప్పారు. బీఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ మాట్లాడుతూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లాలని అన్నారు. సమావేశంలో వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే వారిని ఆశీర్వదించండి



హసన్‌పర్తి: మాట్లాడుతున్న అరూరి రమేశ్



హసన్‌పర్తి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అరూరి రమేశ్

- బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి

హసన్‌పర్తి: ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేవారిని ఆశీర్వదించాలని బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సీతా నా గారం, నాగారం, సూదన్‌పల్లి, పెంబర్తి, గంటూరుపల్లి, సీతంపేట, అన్నాసాగరం, మడిపల్లి, జయగిరి గ్రామాల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ అభి మానులు బతుకమ్మలు, డప్పుచప్పుళ్లతో అరూరికి సోమవారం ఘనస్వాగతం పలికారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ మూడు గంటలు విద్యుత్ చాలన్న కాంగ్రెస్‌కు ఓటు వేస్తారా.. లేక 24 గంటల పాటు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌ను ఆదరిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ కార్డులకు వారంటీ లేదని ఎద్దేవాచేశారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు అమితారెడ్డి, పెద్ది తిరుపతమ్మ, అరుణ్‌కుమార్, శ్రీని వాస్‌రెడ్డి, శరత్‌కుమార్, రాణి, ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేనుకుంట్ల సునీత, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొండపాక సుకన్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

హసన్‌పర్తి: బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా 64వ డివిజన్ బీజేవైఎం యువమోర్చా జిల్లా కార్యదర్శి పల్లపు అశోక్, 66వ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు పోలెపాక నిశాంత్, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు హారిక రూప్‌సింగ్‌తో పాటు కొత్తపల్లి, నాగారం, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన నాయకులు సోమవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి అరూరి రమేశ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రవినాయక్, బీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌రెడ్డి, పావుశెట్టి శ్రీధర్, మదన్ గౌడ్, నాగరాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భారీ మెజార్టీతో గెలిపించాలి

పర్వతగిరి: నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డంకులెన్ని సృష్టించినా అంతిమ విజయం మనదే



నడికూడ : కంఠాత్మకూర్ ప్రచారంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : ధర్మారెడ్డికి గొర్రెపిల్ల, గొంగడి అందజేస్తున్న యాదవులు

- ప్రజాదరణ చూసి ప్రతిపక్షాల కళ్లమంట
- కాంగ్రెస్ గెలిస్తే 3 గంటల కరెంటే
- ఆశీర్వదించి మూడోసారి గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

నడికూడ : 'మన హ్యాట్రిక్‌ను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారు. అయినా ఎవరూ అధైర్య పడొద్దు. ప్రజలు మనవైపు ఉన్నారు. వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అంతిమంగా గెలిచిలేది మనమే' అని బీఆర్ఎస్ పరకాల అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలించిన రోజుల్లో రాష్ట్రంలో ఆకలి బతుకులు ఉండేవని దుయ్యబట్టారు. మండలంలోని కంఠాత్మకూర్, రామకృష్ణాపూర్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన చల్లా.. ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 60 ఏళ్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే పేదల బాధలను అర్థం చేసుకోలేదని, రైతులకు పొలాలకు నీరు ఇవ్వాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ పార్టీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో 24 గంటలు కరెంట్ ఎందకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, జెడ్పీటీసీ కోడెపాక సుమలత, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోసగాళ్లను గెలిపిస్తే 3 గంటల కరెంటే

ఆత్మకూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటలు కరెంటు ఇస్తామంటున్నారని, ప్రస్తుతం బీఆర్ఎస్ హయాంలో 24 గంటల కరెంటు ఇస్తున్నామని, ఏదో కావాలో ప్రజలే ఆలోచించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని చౌళ్లపల్లి, అగ్రంపహాడ్, నాగయ్యపల్లె, అక్కంపేట, లింగమడుగుపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా యాదవులు గొర్రెపిల్ల, గొంగడిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటేసి 60 ఏళ్లు గోసపడ్డది మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రౌడీ పాలన వస్తుందని, వారి మేనిఫెస్టో, మాయమాటలను వ్యతిరేకించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లేస్తే తెలంగాణను ఢిల్లీకి అప్పగిస్తారని విమర్శించారు. తనను ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, సర్పంచ్‌లు మాదాసి అన్నపూర్ణరాజు , ఎన్కతాల్ల విజయహంశాల్, సావురే కమలరాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ భాగ్య, నాయకులు రవీందర్, రాజస్వామి, రాయరాకుల రవీందర్, కూస కుమారస్వామి, మహేందర్, వేణు, సాంబయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా జ్యోతి ప్రచారం

పరకాల: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమించిన బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి కోరారు. ఈ మేరకు పట్టణంలో వాడవాడకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ కృష్ణతో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక...

మండలంలోని చౌళ్లపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అదరసాని రంజిత్, హేమంత్, ప్రశాంత్, భరత్, రాకేష్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

'చల్లా'కు మద్దతు

సంగెం: బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మండలంలోని గవిచర్ల పద్మశాలి సంఘం నాయకులు సోమవారం తీర్మానం చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల రమేష్ ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, గ్రామాధ్యక్షుడు పత్తిపాక రమేష్, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ కీర్తినగర్‌లో బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ ఆధ్వర్యంలో సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు కొండ రాధ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



పరకాల : చిన్నారిని ఎత్తుకున్న చల్లా జ్యోతి

మొగిలిచర్లలో..

గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్లలో గ్రామానికి చెందిన ఓం నమశ్శివాయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి ఓటు వేస్తామంటూ సోమవారం తీర్మానించారు. శ్రావన్‌కుమార్, యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చల్లాను లక్ష మెజారిటీతో గెలిపించాలి

దామెర: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని రైతుబంధు మండల కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో ధర్మారెడ్డి గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్పనకృష్ణమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ప్రసాద్, సదానందం, సంపత్, సుమన్, నందం, వీరస్వామి పాల్గొన్నారు. ఊరుగొండలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజు, ఉపసర్పంచ్ సాగర్, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు సునీల్ రెడ్డి, సతీష్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

దామెర: మండలంలోని ల్యాదెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేశారు. ఎంపీపీ కాగితాల శంకర్ కండువాకప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు. ధర్మారెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుమన్, రంజిత్, సుభాష్, చిరంజీవి, రాకేష్, భరత్, మామిడి అరవింద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పంట నష్టపోతే.. కడుపులో పెట్టుకుని కాపాడుకున్న



దుగ్గొండి: గిర్నిబావిలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



ఖానాపురం : ప్రచారం నిర్వహిస్తున్న పెద్ది స్వప్న

- బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది

దుగ్గొండి : నర్సంపేట నియోజకవర్గ వ్యాప్త అన్నదాతలైన తన కుటుంబ సభ్యులు పంటపోయి తల్లడిల్లుతుంటే వారి కోసం తాను సీఎంను ఒప్పించి పరిహారం తెప్పించి కాపాడుకున్నానని వారి మనసంతా తనమీదే ఉంటుందని బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపురం, గోబ్రియాతండా, రాజ్యతండా, మదిర, మందపల్లి, చాపలబండ, పీజీతండా, మండపల్లి, గిర్నిబావి, వెంకటాపురం, రేబల్లె, బిక్కాజిపల్లి, పొనకల్, నాచినపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ మండలంలోని 10 వేల మంది రైతులకు రూ.11 కోట్ల పంట నష్టపరిహారం ఇప్పించి వారి రుణం తీర్చుకున్నానన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇద్దరు ఉద్దండులు నాపై కక్ష గట్టారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, నర్సింహారెడ్డి, రాజేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి, రాజ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ది గెలుపునకు కృషి చేయాలి

నర్సంపేట: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నర్సంపేట రూరల్ : మండలంలోని ఆకులతండాకు చెందిన పలు పార్టీలకు చెందిన పలువురు యూత్ నాయకులు నర్సంపేట యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.

బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దిని గెలిపించాలి

ఖానాపురం: బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్, ఆయన సతిమణి పెద్ది స్వప్న అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో పెద్ది గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ నర్సంపేట అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థులు ఎన్నికల కోసమే ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, వల్లెపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టరు జక్రిపోతుల వెంకటేశ్వర్లు, అన్నం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక మాస పూజలు



శివనగర్‌లో అనఘాష్టమి వత్రం చేస్తున్న మహిళలు

ఖిలా వరంగల్: కార్తీక మాసం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సీతారామ చంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో రామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఆలయ ప్రధాన పూజారి శివరామకృష్ణ చార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అనఘాష్టమి వ్రతం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పూజా సామగ్రితో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వ్రతం చేశారు. కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి, శ్రీరాం రాజేష్, రావికంటి అశోక్, ఆడెపు శ్యాంసుందర్, యాదగిరి, శైలజ, శ్రీదేవి, రాణి, కృష్ణవేణి, రాధిక పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో..

కాశిబుగ్గ: కార్తీకమాసాన్ని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన ఆలయంలో సహస్ర లింగానికి 27లీటర్ల పాలతో అభిషేకం చేశారు. పూజా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, వేముల నాగరాజు, వెంకన్న, విజయ, రమ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో..

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలోని భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు సోమవారం ధ్వజస్తంభం పూజలు నిర్వహించారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

ఖానాపురం : చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కీర్యతండాలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై మాధవ్ తెలిపిన కథనం ప్రకారం...గ్రామానికి చెందిన భూక్య నర్సమ్మ(45) కుటుంబ కలహాలతో ఈనెల 11న ఇంట్లో గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తీసుకెళ్లగా అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి భర్త ఈర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.